

# బ్రతుకు గూడు

-మల్లెకేడి, రామోజి

సాయంత్రం అయింది. ఈ ఒక్కరోజే కదా తను ఇక్కడ ఉండేది. ఈ ఒక్కపూటే కదా తను తృప్తిగా నాలుగు మెతుకులు మింగేది. మా చిన్నోడి పిల్లల్ని వదిలి పెట్టి పోవాల్సి వస్తుందే. నాగుండె తరుక్కుపోతోంది. ఈ రాత్రికే తనకు ఆఖరు తెల్లవారితే అమావాస్య. ఇక వచ్చే మూడు నెలలూ తన బ్రతుకంతా అమావాసే.

మనసు భారంగా వుంది. నోట్లోఉన్న చుట్ట తరుగుతూనే వుంది. పొగ నుడులు తిరుగుతూ, తెరలు తెరలుగా పక్కకు తప్పుకుంటోంది. తలక్రింద ఎత్తయిన దిండువేసుకుని వెల్లకిలా పడుకొన్న నాగయ్యకు ఒక్కసారి ఆలోచనా తెరకు అడ్డు పడింది.

పక్క వీధిలో కుక్క మొరుగుతూ వుంది. ఒక్కసారి పడక మీద లేచి అటూ, ఇటూ చూసి ఎందుకు మొరుగుతున్నదీ కుక్క. ఎంతటి విశ్వాసం. తనకు ఎంగిలి మెతుకులు వేసిన యజమాని ఇంటిని దొంగల బారినుండి కాపాడుతుంది. మనుష్యుల కంటే ఇదే నయం. మనుషులలో ఈ విశ్వాసపు జాడలు ఎక్కడా కనిపించవే. హృదయపు గది గోడల్లో బంధించి మాయం చేశారా? ఈ మనుషులున్నారే వీళ్ళంతా "తల్లి నన్ను చీకి రొమ్మును గుద్దే"బుద్ధులున్నోళ్లు. ఇలా ఆలోచిన్నానే ఒక్కసారి గతంలోకి తొంగిచూసుకున్నాడు నాగయ్య.

నాగయ్యకు నలుగురు కుమారులు. ఇద్దరు కూతుళ్లు. ఊళ్లో మంచి పేరున్నోడే. ఊరు అడవికి దగ్గరగా ఉండటం వలనఅన్నింటికీ అడవితల్లిపై ఆధారపడవలసిందే ఆ ఊరి ప్రజలంతా నాగయ్య మహా బలాడ్యుడు కాకపోయినా బాగానే సౌష్ఠవంగానే ఉండేవాడు. రోజూ గొడ్డలి భుజాన వేసుకొని బయల్దేరి అడవిని నరికి చదరం చేసివచ్చేవాడు. అడవిలో క్రొత్తగా ఊరు కనుక అందరూ అలాగే తమకు చేతనైనంత పొలం చేసుకున్నారు.

నాగయ్య కూడా కష్టపడి ఇరవై ఎకరాల పొలాన్ని సాగుకు వచ్చే పొలంగా మార్చాడు. ఊళ్లో మంచిపేరు సంపాదించాడు. భార్య లక్ష్మి అంత తెలివైంది కాకపోయినా, ఇతరులను మోసం చేసేటంత తెలివైనది మాత్రం కాదు. ఆనాడు కుటుంబ నియంత్రణలు లేవుగదా! అరడజను పిల్లల్ని గని అల్లారుముద్దుగా పెంచుతున్న మహా ఇల్లాలనే చెప్పవచ్చులక్ష్మిని.

ఆ కాలంలో అరడజను మందిని కనడం సహజమే. ఎంతపెద్ద కుటుంబం ఉంటే అంత గొప్ప పేరు ఉండేది సమాజంలో. ఒక్కొక్కరికి పన్నెండు, పదమూడు మంది సంతానం ఉంటే, ఆ యమ్మచూడు ఏంత భాగ్యవంతురాలు అని అనేవారు. ఎప్పుడు కలకలలాడుతూ పచ్చగా వుంది సంసారం అని మెచ్చుకొనేవారు.

కానీ ఇద్దరి పిల్లలకన్నాఎక్కువ సంతానం కల్గితే వారిని పెంచలేక నానా అవస్థలు పడుతుంటారు. ఇరుకుగదులు, మురికి వాడలు, తినడానికి తిండి సరిపోదు వీటితోనే సరిపోయింది నేటికాలం.

ఇక పెద్ద కుటుంబాల విషయానికొస్తే అవి ఎక్కడా మచ్చుకైనా కానరావు. కొడళ్ళు, అత్తలూ కలిసి ఇంట్లో చిన్నపాటి ప్రళయం సృష్టిస్తుంటాడు. మరి అన్నదమ్ముల విషయానికొస్తే, వారికెప్పుడూ ఒక చిన్న పాటి మహాభారత యుద్ధమే. ఇరుకు గదుల్లో కాపురాలు. గదులే కాదు వాళ్ళ మనసులు కూడా ఇరుకే. అందుకే మానవత్వానికి తావుండదు వారిమనస్సులో. ఇదీ ఈ నాటి కుటుంబ విషయాలు.

నాగయ్యకు ఆరుమంది పిల్లలైనా నలుగురు పిల్లల్నే బడికి పంపించేవాడు. ఇద్దరు ఆడపిల్లలూ తల్లికి సాయం చేస్తూ, చేదోడుగా ఉండేవారు.

ఒకసారి లక్ష్మి అందికదా! ఏమయ్యా వీళ్ళిద్దరిని కూడా బడికి పంపిద్దామని అంతే నాగయ్య బుస్సున తోకమీద లేచి నిలబడ్డాడనుకో. ఏమే!వాళ్ళు చదివి ఏమైనా ఊళ్లు ఏలాలా? ఉద్యోగాలు చేయాలా? ఆడపిల్ల ఇంటి దగ్గర ఉండి ఆపనీ, ఈ పనీ నేర్చుకోవాలి. రేపు ఓ అయ్య కిస్తే పనీ, పాటా బాగా నేరి[illegible] ఎల్ల అని మంచి పేరు రావలె ఇంకోసారి ఆమాట అన్నావంటే బాగుండదు. అదీకాక ఏమైనా బడి దగ్గర ఉందా? ఐదు కిలోమీటర్లు అడివిదారిన నడవాల ఆ!.........అంటూ వెళ్ళిపోయాడు బయటికి నాగయ్య.

నాగయ్య పెద్దకొడుకు అచ్చయ్య. వీడు కాస్త తెలివైన వాడే. కానీ వీడి తెలివంతా చదు వులో కాదు వ్యాపారంలో. తండ్రి ఎంత చెప్పినా వినేవాడు కాదు. చదువు మానేసి కట్టెల వ్యాపారంలో దిగేసాడు. వీడికి ఎదురు చెప్పలేకపోయాడు తండ్రి

రెండోవాడు రంగయ్య వీడు అచ్చం తండ్రిలాగే కష్టపడాలనే ఉబలాటం ఎక్కువ. కొంత చదివిన తర్వాత ఒంటికి బట్టక వ్యవసాయంలో దిగాడు.

మూడోవాడు కృష్ణయ్య వీడు జిత్తులమారి. ఇక్కడ అక్కడా చాడీలు చెప్పడం. జులాయిగా తిరగడం వీడి గురించే ఎపుడూ చింతించేవాడు నాగయ్య.

చిన్నవాడి విషయానికొస్తే వాడెప్పుడూ చదువుధ్యాసే ఫరవాలేదు, 'వీడయినా నాకోరిక నెరవేరుస్తున్నాడు అనుకున్నాడు నాగయ్య. కానీ అనుకున్నంతగొప్ప చదువు చదవక పోయినా పంతులు నౌకరు దొరికే అర్హతనైనా సంపాదించుకున్నాడు.

లక్ష్మిమాత్రం కొడుకుల పెళ్ళిళ్లు చేసి మనవళ్ల మనవరాళ్ల ఆలనా పాలనా చూడకుండానే కాలం చేసింది. అది ఎంతో అదృష్టవంతురాలు. అదే వుండినట్లయితే నన్ను నా కొడుకులు చేస్తున్న ఆలనా పాలన చూసి తట్టుకోలేక ఎంత తల్లడిల్లి పోయేదో. దేవుడు కొన్ని మంచి పనులే చేస్తుంటాడు. అది సంతోషంగానే కన్నుమూసింది. ఈ మురికి జీవితాన్ని నాపై ఎగదోసి. నా లక్ష్మి ఉండగ నన్ను ఎలా పువ్వుల్లో పెట్టుకొని చూసేది. తాను తినకున్నా యాళ్లకింత నాకు పెట్టేది. తన కడుపు ఎండినా పిల్లల కడుపు నిండేట్లుగా చూసుకునేది.

నిజంగా దానితో బాటే నేను పోయి ఉండివుంటే ఇప్పుడు పడుతున్న ఈ

బాధలన్ని లేకపోవుగదా! అనుకుంటూ గత స్మృతులను నెమర వేసుకుంటుంటే కళ్లనిండా నీళ్లు సుడులు తిరుగుతూ ముడతలు పడిన ముదురు చెక్కిళ్లపై నుండి మెల్లిగా ఒక్కొచుక్క పరుపును తడిపేస్తున్నాయి.

మళ్లీ పడకమీదినుంచి లేచి మెల్లిగా కొంచెం నడిచి మూత్రం చేసి వచ్చి చుట్ట ఆఖరి దమ్ము ఊది, తన రేపటి ముళ్ల జీవితాన్ని గూర్చి చింతిస్తూ నిద్రలోకి జారుకున్నాడు.

కోడి కూత వినొచ్చేసరికి లేచాడు నాగయ్య. ఇక మళ్ళీ తాను కష్టాల సుడిగుండంలో పడి కుడితిలో పడ్డ ఎలుకలా అటు చావలేక ఇటు బ్రతకలేక కోడళ్ళూ కొడుకులూ మనసుకు కల్గించే బాధలు సహిస్తూ ఈ జీవితపు ముళ్ళ పొదలో తండ్లాడవలసిందే తప్పదు విధివ్రాత. అనుకున్నాడు నాగయ్య.

నాకు నల్గురు కొడుకులు. ఇది లోకానికి చెప్పుకోవడానికి మాత్రమే. అందరూ అంటుంటారు నాగయ్య ఎంతో అదృష్టవంతుడని. కానివాళ్లకేం తెలుసు నా మనసు చెందేవేదన.

నీకేమయ్యా! నిన్ను గులాబి పువ్వుల్లో పెట్టి చూసుకుంటారు నీ కొడుకులు అని అంటారు చాలామంది. కాని ఆ గులాబి పువ్వు క్రింద ఉన్న ముండ్లు నా హృదయాన్ని ఎన్ని తూట్లు పొడుస్తున్నాయో వాళ్ళకేం తెలుసు. పైకి అందరూ మంచివాళ్ళుగానే కనిపిస్తారు. కానీ ఒక్కసారి వాళ్ల మనసుల్లోకి తొంగిచూస్తే తెలుస్తుంది ఎంతటి కాలకూట విషం ఉందో. అది ఎంత మందిని హతమార్చ డానికి ప్రయత్నిస్తుందో.



## మీడియా క్రిటిక్స్ మెచ్చిన 'ఆహ్వానం'

రాష్ట్రంలో అశ్లీల సంస్కృతిపై యుద్ధం ప్రకటిస్తూ ఏర్పడిన మీడియా క్రిటిక్స్ మీట్ "ఆహ్వానం" మాసపత్రికకి మనస్ఫూర్తిగా స్వాగతం పలికింది. ఈ దర గోపీచంద్ వెలగా వెంకటప్పయ్య, కొత్తపల్లి రవిబాబు తదితరుల నాయకత్వంలో వున్న ఈ 'మీడియా క్రిటిక్స్' సెక్స్, క్రైం లాంటి వ్యాపార ధోరణులున్న పత్రికల్ని బహిష్కరించేందుకు కృషి చేస్తోంది. ఈ కృషిలో భాగంగా చక్కని విలువల కోసం నడుపుతున్న ఆహ్వానం, రచన, మాతృక, భూమిక, ప్రజాసాహితి, అరుణతార వంటి పత్రికలను పాఠకులు ఆదరిం' పోషించిల్సిన చారిత్రక భాధ్యత వుందని గుర్తుచేస్తోంది. ఆలోచనా పరులైన మధ్యతరగతి మేధావి వర్గాన్ని విద్యావంతులను కదిలించి, బలమైన విమర్శని 'మీడియా'పై ఎప్పటికప్పుడు వచ్చేలా ప్రజల ముందు వుంచిచైతన్య పరిచేలా ఈ మీట్ కృషిచేస్తుంది. ఒక విధంగా ఇది ప్రేక్షక పాఠక శ్రోతల సమ్మేళనం! మీడియాలో ఈ మీట్ మరో మలుపు ! •

ఇరవై ఎకరాల పొలాన్ని నల్గురూ సమంగానే పంచుకున్నారు. మరి నాముసలిప్రాణం బ్రతికి బట్టకట్టాలిగదా! మరి నాకు కూడూ, గుడ్డా కావాలి గా! అదే విషయాన్ని నేను పొలం పంచేటప్పుడే అడిగినాను.

నాన్నా! నీవు మమ్మల్ని పెంచి పెద్ద చేశావు. మాకు జీవితాన్నిచ్చావు. ఇంత వాళ్లను చేశావు నీ ఆస్తినంతా మాకే ఇచ్చావు. ఇంత చేసిన నీకు మేం కూడు పెట్టకపోతే లోకం ఊరుకుంటుందా? అన్నారు పెద్దోడూ, రెండోవాడూనూ.

నాకు అంతులేని, కోపం వచ్చింది. అయినా నాగ్రహించుకున్నాను. లోకం కోసం నాకు బువ్వపెడతారా? అంటే లోకం ఏమనకపోతే పెట్టరా! లోకాన్నడిగేనా నేను వాళ్లను కన్నది. ఈ లోకాన్నడిగేనా నేను వాళ్లను పెంచి పెద్ద చేసింది. ఎంత మాటన్నార్రా. ఇన్ని ప్రాణాలను కంటికి రెప్పల్లా కాపాడు కుంటూ, ఇంత వాళ్లను చేస్తే చివరకు ఇన్ని మాటలంటారా? ఇదంతా నేను లోకం కొరకే చేశానా? ఛ. ఎంత మూర్ఖులురా మీకు అని తిట్టాలనిపించింది.

కాని కనిపెంచిన మమత అడ్డొచ్చింది. అల్లారు ముద్దుగా చిన్నపుడు ఎదపై ఎక్కి కాలితో తంతూవుంటే సంతోషించానేగానీ, ఇపుడు నా ఎదనేతంతారని ఎనాడు అనుకోలేదు.

అంతలో మూడవవాడు కల్పించుకొని మా దగ్గర కొన్నిరోజులు, చెల్లెంట్లో దగ్గర కొన్ని రోజులు ఉండి, అటూ ఇటూ తిరుగుతూ హాయిగా కాలం గడపవచ్చుగదా అన్నడు.

వాడి గొంతు పిసికెయ్యాలన్నంత కోపం వచ్చింది నాకు కానీ నేనాపని చెయ్యలేను. చెట్టంత కొడుకుల్ని పెట్టుకొని నాఆస్తినంతా వీళ్లకు పంచి వెళ్ళి నేను కూతురు దగ్గర ఉండాలా? ఏదో కసి నామదిలో చెలరేగింది. కానీ ఏమీ అనలేకపోయాను. నా గొంతు వాళ్ళ మాటలకు సమధానం చెప్పలేక మూగబోయింది.

అపుడు చిన్నవాడు నాన్నా! మేం నీకు నల్గురమూసమానమే కనుక ఒక్కొక్కరి దగ్గరా ఒక నెల చొప్పున ఉండండి. వెంటనే మా చిన్నకోడలు అందుకొని అవును మామయ్యగారూ? ఈ ముసలి తనంలో ఎక్కడికి వెళతారు మ దగ్గరే ఉండండి అంది.

అపుడు నా కనిపించింది. నేను సంపాదించిన ఆస్తిని పంచేసుకున్నారు. ఇక నన్ను కూడా భాగాలు చేసిపంచుకుంటున్నారు వీళ్లు. ముసలి ప్రాణానికి కావలసిన నాలుగు మెతుకుల కోసం ఎందుకు వీళ్ళింత హైరానా పడ్తున్నారో నా కర్థము కాలేదు. మరి నేను లేక కాలమే ఇలా తయారయ్యిందా? బుద్ధులను బట్టేకాలం అంత కలికాలం. నాలక్ష్మియే ఉండివుంటే. ఇది విని తట్టుకోలేక పిచ్చిదయ్యేదేమో. భగవంతుడు ఆమెకు న్యాయమే చేశాడు. నాపాలిటే అన్యాయం చేస్తున్నాడు.

ఎలాగోలగూ నన్ను పంచేసకున్నారు నా కొడుకులు. "కొడుకులు పున్నామ నరకం నుండి కాపాడుతారన్నది" అదేదో సూత్రం ఉందికానీ అది వట్టి అబద్ధం బ్రతికి ఉండంగనే భూమి మీదనే నరకం చూపిస్తున్నారు నా కొడుకులు. రోజూ అనని మాట లేదు. తిట్టని తిట్టే లేదు. నానాసూటిపోటి మాటలతో మనసును కాలుస్తున్నా, నా కడుపును మాత్రం కాల్చకుండా వేళకు ఒక ముద్ద పడేస్తున్నారు. అదే నాకు సంతోషం.

నాకు మనవలు మనవరాండ్లున్నా వాళ్ళూ నా కొడుకుల్లాగే. ఒక్క చిన్నోడి ఇద్దరి పిల్లలకు మాత్రమే నేనంటే ఎంతో ప్రేమ. బడి నుంచి వస్తనే తాతయ్యా కథలు చెప్పు అని ఒకటేగొడవ. వేపుకు తింటారనుకో.

ఈ రోజు అమావాస. ఇక మా పెద్దోడింటికి నేనుపోవాలి. ఎలగూ మళ్ళీ కష్టాలు తప్పవు. ప్రేమదొరకదు. ఆప్యాయత కరువు. మమతలు మాయమయ్యాయక్కడ అందుకే ఒక్కసారి నా మనవళ్లని చూస్కొని ఇక బయల్దేరతాను నా నిష్ఠురపు బ్రతుకు ముళ్ల గూటిలోకి అనుకున్నాడు నాగయ్య.